యాదగిరిగుట్టను పార్టీలకతీతంగా అభివృద్ధి చేయాలి

- గిరి ప్రదక్షిణలో పాల్గొనడం నా పూర్వ జన్మ సుకృతం
- శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత

గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, పక్కన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట, జనవరి22 : రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ స్వయంభూ పంచనారసింహ స్వామి క్షేత్రాన్ని రూ. 1,200 కోట్లతో పునర్నిర్మించారని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరికీ సాధ్యం కానీ విధంగా ఆలయాన్ని 'టెంపుల్ సిటీ ఆఫ్ ది నేషన్' గా అభివృద్ధి చేశారని శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. రాజకీయాలకతీతంగా యాదగిరి గుట్ట ఆలయం అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా బుధవారం మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిశోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య తోపాటు వేలాది బీఆర్ఎస్ శ్రేణులు, భక్తులో కలిసి గిరి ప్రదక్షిణ చేశారు. తెల్లవారుజామున 5:30గంటలకు స్వామివారి వైకుంఠ ద్వారం వద్దకు చేరుకుని కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభించారు. జై నారసింహ జై లక్ష్మీనారసింహ అంటూ సుమారు 2.60 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారు. శ్రీవారి మెట్ల మార్గం గుండా కొండపైకి వెళ్లారు. తూర్పు రాజగోపురం గుండా క్యూలైన్ ద్వారా గర్భాలయంలోకి వెళ్లారు. స్వయంభూ పంచనారసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు నల్లన్‌ధీఘుళ్ లక్ష్మీనరసింహాచార్యులు ఎమ్మెల్సీ కవిత బృందానికి సంప్రదాయ స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో ఎమ్మెల్సీ కవితకు అర్చకులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈఓ భాస్కర్‌రావు స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. రాజకీయాలతో సంబంధం లేకుండా కేసీఆర్ గొప్ప సంకల్పంతో యాదగిరిగుట్ట ఆలయాన్ని పునర్నిర్మించారన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. స్వామివారి పాదాలు తాకినా అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రంగా యాదగిరి గుట్టను భావిస్తామన్నారు. ఈ క్షేత్రంలో ఐదు రూపాల్లో లక్ష్మీనరసింహ స్వామి వారిని ఆరాధిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజలపై స్వామివారి దయ ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. స్వామి వారి ఆలయాన్ని ఇంత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు తొలి ముఖ్యమంత్రికి స్వామివారు సంకల్ప బలం ఇవ్వడం రాష్ట్ర ప్రజల ఆదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకిష్టారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తుంగ బాలు, ధర్మేందర్‌రెడ్డి, దూదిమెట్ల బాలరాజుయాదవ్, తోట్ల స్వామి యాదవ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, బీఆర్ఎస్ యాదగిరి గుట్ట మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ ఎంపీపీ గడ్డమీది స్వప్న, మాజీ జడ్పీటీసీలు కర్రె కమలమ్మ, తోటకూరి అనూరాధ, నాయకులు కళ్లెం స్వాతి, ముఖ్యుర్ల ఆండాలు, సతీశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు

యాదగిరిగుట్టలో స్వామివారి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత శ్రీవారి మెట్ల మార్గం గుండా కొండపైకి చేరుకుని తూర్పు రాజగోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించారు. స్వామివారి గర్భాలయంలోకి వెళ్లే క్రమంలో క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు ఒక్కసారిగా జై కవిత, జైజై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో కొంత మంది భక్తులు రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు మార్మోగాయి. ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా నినాదాలు రావడంతో ఆలయంలో ఉన్న భక్తులందరూ ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. కానీ ఎమ్మెల్సీ కవిత ఇవేమీ పట్టించుకోకుండా నేరుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి అర్బన్ : బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు జనగాం పాండు ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కొలుపుల అమరేందర్, ఎనబోయిన ఆంజనేయులు, ఏవీ కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, వీరేశ్‌యాదవ్, మల్లేశ్, సూరజ్ పాల్గొన్నారు.

ప్లే స్కూల్ చిన్నారులతో ఎమ్మెల్సీ కవిత

చిన్నారులతో సరదాగా ఆడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

భువనగిరి అర్బన్, జనవరి 22 : పట్టణంలోని వేద ప్లే స్కూల్‌ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం సందర్శించి చిన్నారులతో కాసేపు సరదాగా గడిపారు. వారితో కలిసి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో చిన్నారులు మెకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. చిన్నారులతో కలిసి ఉండడం, ఆడడం వెలకట్టలేని సంతోషం ఇస్తుందన్నారు. ప్లే స్కూల్లో అవలంబించే కొత్త విద్యా విధానాన్ని అడిగి తెలుసుకుని, చిన్నారులకు మంచి భవిష్యత్‌ను అందించాలని యాజమాన్యానికి సూచించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ప్లే స్కూల్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెల్దుర్తి నిఖిత, ఉపాధ్యాయులు, నాయకులు వెల్దుర్తి రఘునాథ్ పాల్గొన్నారు.

నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయాలి

- కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకుల వినతి

రాఘవాపురంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

బీబీనగర్, జనవరి 22 : మండలంలోని నెమరుగోముల, అన్నంపట్ల, రాఘవాపూర్, జమీలాపేట్, రావిపహాడ్ తండా, పెద్దపలుగు తండా, లక్ష్మీదేవిగూడెం, పడమటిసోమారం గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెమరుగోముల గ్రామంలో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయాలని, అనర్హులను ఎంపిక చేశారని గ్రామస్తులు గ్రామసభను అడ్డుకున్నారు. తప్పుడు సర్వే నిర్వహించి అనర్హులను ఎంపిక చేయడం సరికాదన్నారు. అధికారులు అనర్హులను ఎంపిక చేశారని, ముసాయిదా జాబితాలో ఉన్న పేర్లన్నీ అనర్హులవేనని గ్రామ సభ నుంచి వెళ్లిపోయారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

మండలంలోని రాఘవాపురంలో నిర్వహించిన గ్రామ సభను కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

నిరసన సభలు..

- జాబితాల్లో అనర్హులకు చోటు కల్పించారని నిలదీత
- రసాభాసగా కొనసాగిన గ్రామసభలు

ఆత్మకూరు(ఎం) : కూరెళ్లలో నిలదీస్తున్న వ్యక్తిని అడ్డుకుంటున్న పోలీసులు

యాదగిరిగుట్ట, జనవరి 22 : ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలు నిరసన సభలుగా మారాయి. అర్హులైన వారికి పథకాలు అందడం లేదని అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. బుధవారం రెండో రోజు మండలంలోని చిన్న గౌరాయిపల్లి, ధర్మారెడ్డిగూడెం, కంతంగూడెం, పెద్దకందుకూరు, తాళ్లగూడెం, బాహుపేటలో గ్రామసభలు నిర్వహించారు. తాళ్లగూడెంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనాస్థలికి పోలీసులు చేరుకుని ప్రజలను శాంతిపజేసే ప్రయత్నం చేయగా నిరాకరించిన గ్రామస్తులు పోలీసులను సైతం నిలదీసే ప్రయత్నం చేశారు. బాహుపేటలో గంటపాటు సభను జరుపకుండా గ్రామస్తులు అందోళన చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం పలువురు ప్రశ్నించారు. పెద్దకందుకూరులో కాంగ్రెస్ పార్టీ, సీపీఎం నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

గుండాల : మండలంలోని అంబాల, తుర్కలషాపురం, బండకొత్తపల్లి, సీతారాంపురం, వెల్మజాల గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. తుర్కలశాపురం, సీతారాంపురం, అంబాల గ్రామాల్లో ఆర్థికంగా ఉన్నవారి పేర్లే ఎంపిక జాబితాలో వస్తున్నాయని, నిరుపేదల పేర్లు రావడం లేదని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. బండకొత్తపల్లి గ్రామంలో భవిష్యత్‌లో బిక్కేరు వాగు నుంచి ఇసుక రవాణా చేయవద్దని గ్రామస్తులు నిరసన తెలిపారు.

రసాభాసగా గ్రామ సభలు

రామన్నపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం జరిగిన గ్రామ సభలు రసాభాసగా సాగాయి. జనంపల్లి, ఉత్తటూరు, నిదానపల్లి, శోభనాద్రిపురం, కొత్తగూడెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా.. జనంపల్లిలో అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఉత్తటూరులో అర్హుల జాబితా తప్పుల తడకగా ఉందని అధికారులను ప్రజలు నిలదీశారు. దీంతో అధికారులు అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి రాఘవరెడ్డి, తాసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, ఏఈలు గాలయ్య, రాఘవ, ఏజాజ్ అలీఖాన్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని గట్టుసింగారం, డి.రేపాక, చౌళ్లరామారం, గోవిందాపురం, వెల్దేవి గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు. డి.రేపాకలో నిర్వహించిన గ్రామ సభ రసాభాసగా మారింది. అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాల్లో పేర్లు రాలేదని అధికారులను ప్రశ్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో సమస్య సద్దుమణిగింది. కార్యక్రమాల్లో తాసీల్దార్ శేషగిరి రావు, ఎంపీడీఓ శంకరయ్య, ఏఓ పాండురంగాచారి పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల, పాటిమట్లలో గ్రామ సభలు రసాభాసగా మారాయి. సంక్షేమ పథకాల్లో అర్హులను కాకుండా అనర్హులకు అవకాశం కల్పించారని గ్రామస్తులు అధికారులతో వాగ్వాదం చేశారు. ముశిపట్లలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొని గ్రామ సభ లబ్ధిదారుల ఎంపిక జాబితాను పరిశీలించారు. అనర్హుల పేర్లను విచారణ జరిపి తొలగిస్తామని చెప్పారు. అర్హులైన వారు జాబితాలో పేర్లు రాకుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారి బి.యాదయ్య, తాసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ బాలాజీ పాల్గొన్నారు.

గ్రామ సభల్లో గందరగోళం

వలిగొండ : మండలంలోని 10 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా.. సంగెం, గోపరాజుపల్లి, పులిగిల్ల, నాగారం గ్రామాల్లో రేషన్ కార్డుల జాబితాల్లో అర్హుల పేర్లు లేకపోవడం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎంపికల్లో అనర్హులను ఎంపిక చేయడం పట్ల ప్రజలు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక కోసమే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మండల ప్రత్యేకాధికారి జగన్నాథం, తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోతున్న 4 సంక్షేమ పథకాల కోసం నిర్వహించే గ్రామసభల్లో గందరగోళం నెలకొన్నది. రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జాబితాలో తమ పేర్లు ఎందుకు లేదంటూ ప్రజలు అధికారులను నిలదీశారు. రూ.2లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారు.. రైతుభరోసా ఇంకెప్పుడు ఇస్తారని రైతులు నిరసన తెలిపారు.

కాటేపల్లిలో అధికారుల నిలదీత

మోటకొండూర్ : మండలంలోని కాటేపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు పథకాలకు ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలి? అనర్హులకు పథకాలు ఎలా వచ్చాయంటూ అధికారులను నిలదీశారు. అర్హత ఉన్నా లబ్ధిదారుల జాబితాలో తమ పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగడం లేదని మండిపడ్డారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు అసహనానికి గురై వాగ్వాదానికి దిగారు. బీఆర్ఎస్ నాయకులతో గొడవ పడి అందరికీ అన్ని పథకాలు వస్తాయి.. మీరు అడగాల్సిన అవసరం లేదని అసహనంతో సమాధానం చెప్పారు. పోలీసులు కలుగజేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. తేర్యాల, చామపూర్, గిరబోయినగూడెం, ఇక్కుర్తి గ్రామాల్లో ప్రజలు అధికారులను ప్రశ్నించారు. పథకాల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. తాసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిలదీతల మధ్య గ్రామసభలు

రాజాపేట : మండలంలోని సింగారం, జాల, సోమారం, నెమిల, బసంతాపురం, నరసాపురం గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు కొనసాగాయి. సింగారంలో ప్రజలు అధికారులను నిలదీస్తుండడంతో వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దాంతో అడిగే హక్కు కూడా లేదా? అని అధికారులపై మండిపడ్డారు. మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తు సభలుగా..

చౌటుప్పల్ రూరల్ : సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలు దరఖాస్తుల స్వీకరణ సభలుగా మారాయి. మండలంలోని నేలపట్ల, ధర్మోజిగూడెం, తూప్రాన్‌పేట, దామెర, అల్లాపూర్, పెద్దకొండూరు, గుండ్లబావి గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలను లబ్ధిదారులుగా గుర్తించడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. వారిని బుజ్జగించేందుకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో అర్హులు మరోసారి దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రజలను మభ్యపెట్టే విధంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నారు తప్ప.. ప్రజలకు లబ్ధి పొందిందేమీ లేదని వివిధ పార్టీల నాయకులు ఆరోపించారు.

వలిగొండ : పులిగిల్లలో అర్హుల జాబితాలో తన పేరు ఎందుకు లేదని ప్రశ్నిస్తున్న మహిళ

బీబీనగర్ : నెమరుగోములలో అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ గ్రామ సభను అడ్డుకున్న గ్రామస్తులు



మోత్కూరు : ముశిపట్లలో అదనపు కలెక్టర్‌తో మహిళ వాగ్వాదం

గుండాల : తర్కలశాపురంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

కూరెళ్లలో అర్ధాంతరంగా ముగిసిన గ్రామసభ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల, పల్లెపహాడ్, పల్లెర్ల, మోదుగుకుంట, మొరిపిరాల, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. అయితే.. కూరెళ్లలో జరిగిన గ్రామసభ రచ్చరచ్చగా మారింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను పంచాయతీ కార్యదర్శి చదివి వినిపించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 560మంది దరఖాస్తు చేసుకోగా 160మంది పేర్లు మాత్రమే చదివి వినిపించారు. రేషన్ కార్డుల కోసం 268 మంది దరఖాస్తు చేసుకోగా.. 25మందిని స్వీప్ సర్వే ద్వారా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భూమి లేని నిరుపేదల పేర్లు లేకపోవడంతో గ్రామస్తులు మూకుమ్మడిగా అధికారులను నిలదీశారు. అధికారులు సరైన సమాధానం చెప్పలేకపోయారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తేనే గ్రామసభ నిర్వహించాలని, లేకుంటే అడ్డుకుంటామని గ్రామ మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య హెచ్చరించారు. దాంతో మరో రోజు గ్రామసభ నిర్వహించాలని తెలుపడంతో అర్ధంతరంగా ముగించారు. నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు ఎందుకు రాలేదని ప్రశ్నించిన ప్రజలను పోలీసులు అడ్డుకొని మాట్లాడకుండా చేశారు. మొరిపిరాల, పల్లెపహాడ్ గ్రామాల్లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందిస్తామన్నారు.

కూరెళ్ల గ్రామసభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ

అర్హులందరికీ పథకాలు ఇవ్వకుంటే కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తా

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు రాకుంటే కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తానని ఆ పార్టీ కూరెళ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు బాషబోయిన సత్యనారాయణ గ్రామ సభ సాక్షిగా ప్రకటించారు. కూరెళ్లలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందివ్వాలని ప్రజలు అధికారులను నిలదీశారు. దాంతో గ్రామసభలో పాల్గొన్న సత్యనారాయణ ఈ ప్రకటన చేశారు.

గొడవ చేస్తే.. ఇందిరమ్మ ఇండ్లు రావు

గ్రామ సభలో గొడవ చేస్తే ఇందిరమ్మ ఇండ్లు రావని మాజీ వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ భర్త అయిన కాంగ్రెస్ నేత పాపయ్య హెచ్చరించారు. దాంతో గ్రామస్తులు ఒక్కసారిగా తిరగబడడంతో ఆయన సమాధానం చెప్పలేక వెళ్లిపోయారు.

'కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేదు'

సంస్థాన్ నారాయణపురం, జనవరి 22 : ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్నామని, కొత్తగా వచ్చిన నాయకులను అందలం ఎక్కిస్తూ ఆనాటి నుంచి ఉంటున్న వారిని గుర్తించకుండా అవమానపరుస్తున్నారని, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తమకు న్యాయం చేయాలని కోరుతూ డాకు తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తండాలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ, రేషన్ కార్డులు.. ప్రభుత్వ పరంగా ఏ కార్యక్రమం చేపట్టినా కొందరు తమ స్వార్థ రాజకీయాల కోసం సొంత నిర్ణయాలు తీసుకుని అసలైన కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కృష్ణనాయక్, బాబీ, లక్ష్మీబాలాజీ, భిక్షపతినాయక్, చందర్, హాతీరాం, కొర్ర శ్రీను, బాల్కోటి, జీవన్, తరుణ్ పాల్గొన్నారు.

డాకు తండాలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

పాడి రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

యాదగిరిగుట్ట, జనవరి 22 : ఇటీవల మృతిచెందిన పాడి రైతు కుటుంబానికి మదర్ డెయిరీ ఆర్థిక చేయూతనిచ్చింది. మండలంలోని మహబూబ్‌పేట గ్రామానికి చెందిన పాడి రైతు అంగడి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని మదర్ డెయిరీ డైరెక్టర్ కందాల అలివేలురంగారెడ్డి బుధవారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. వంగపల్లి చిల్లింగ్ సెంటర్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అనంతారంలో ఎమ్మెల్యే కుంభం నిలదీత

- సభ మధ్యలోనే వెనుదిరిగిన అనిల్‌కుమార్‌రెడ్డి

అనంతారం గ్రామసభలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని, కలెక్టర్ హనుమంతరావును సంక్షేమ పథకాలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చంద్రమోహన్

భువనగిరి కలెక్టరేట్, జనవరి 22 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలను ప్రజలు తిరస్కరిస్తున్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికపై నిలదీస్తూ సభలను అడ్డుకుంటున్నారు. రెండో రోజు బుధవారం మండలంలోని అనంతారం, బొల్లేపల్లి, బస్వాపూర్, చీమలకొండూరు, బాలంపల్లి, అనాజీపురం, గౌస్‌నగర్, కూనూరు, పెంచికల్‌పహాడ్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. అనంతారంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రసంగిస్తుండగా.. బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ సామల వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు సామల చంద్రమోహన్, కట్కూరి నరేశ్ అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ గ్రామసభలో నేలపై కూర్చుని నిరసన తెలిపారు. వారికి ప్రజలు మద్దతుగా నిలబడటంతో ఉక్కిరిబిక్కిరైన ఎమ్మెల్యే గ్రామసభ మధ్యలోనే కారులో వెళ్లిపోయారు. ఎమ్మెల్యే కారును అడ్డగించగా పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని నిలువరించి గ్రామసభను అధికారులతో కొనసాగించారు. ఎమ్మెల్యే కారును అనుసరిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జై కేసీఆర్.. జైజై కేసీఆర్.. రేవంత్‌రెడ్డి ఢాం ఢాం అంటూ నినాదాలు చేశారు.

పోలీస్ పహారాలో గ్రామసభలు

ప్రజాపాలన గ్రామసభలు పోలీసుల పహారాలో కొనసాగాయి. రూరల్ సీఐలు ఎన్.చంద్రబాబు, వి.సంతోష్‌కుమార్ నేతృత్వంలో మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగిన గ్రామసభల్లో పోలీసులు మోహరించారు. నిరసనలను నియంత్రించేందుకు ఉక్కుపాదం మోపుతున్నారు. అనంతారం, కూనూరు, చీమలకొండూరు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు అధికారులను, ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న క్రమంలో పోలీసులు వారిని అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేశారు.

పోలీస్ పహారాలో గ్రామసభలు

గుడిమల్కాపురంలో నిరుపేదలైన మాకు రేషన్ కార్డు ఎందుకు రాలేదని అధికారులను నిలదీస్తున్న మహిళలు

సంస్థాన్ నారాయణపురం, జనవరి 22 : మండలంలోని గుడిమల్కాపురం, జనగాం, మహ్మదాబాద్ గ్రామాల్లో గురువారం గ్రామ సభలను పోలీసు పహారాలో నిర్వహించారు. సంక్షేమ పథకాలు అనర్హులకు కేటాయించారని పలువురు గ్రామ సభలను అడ్డుకున్నారు. లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తించారో చెప్పాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. తుది జాబితాను గ్రామ సభలోనే తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే దరఖాస్తు చేశామని మళ్లీ దరఖాస్తులు ఎందుకు అని అధికారులను ప్రశ్నించారు.

నాకు 30గజాల భూమి తప్ప ఏమీ లేదు సారు

మాకు ఉండడానికి ఇల్లు లేదు. ఇద్దరు అన్నదమ్ముల మధ్య 60 గజాల భూమి ఉంది. పంచుకుంటే మాకు 30 గజాలు వస్తది. అది తప్ప మాకు ఏమీ లేదు సారు. కూలి పనులు చేస్తూ నెలకు రూ.3వేల కిరాయి కడుతున్నాం. నాలుగు పథకాల్లో ఒక్క దాంట్లో కూడా మా పేరు లేదు. బిల్డింగులు, పదెకరాలు భూమి ఉన్నవారికి మాత్రం అన్ని పథకాలు ఇస్తున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు వారికి నచ్చిన పేర్లు రాసుకున్నారు. మళ్లీ దరఖాస్తు పెట్టమని అంటున్నారు.. ఎన్ని సార్లు పెట్టినా మా లాంటి పేదవారికి న్యాయం జరుగదు.

– సుర్వి అక్షిత, గుడిమల్కాపురం, సంస్థాన్ నారాయణపురం మండలం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ప్రభుత్వ విప్ బీర్ల

తుర్కపల్లి : ఇబ్రహీంపురం గ్రామసభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి